# USA లోని ప్రముఖ నిపుణులతో ప్రధానమంత్రి పరస్పర సమావేశం

జూన్ 24, 2023

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వాషింగ్టన్ D.C.లోని జాన్ ఎఫ్. కెన్నెడీ సెంటర్‌లో జూన్ 23, 2023న USAలోని నిపుణుల సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

2. ఈ కార్యక్రమాన్ని US - ఇండియా స్ట్రాటజిక్ పార్ట్నర్షిప్ ఫోరం  (USISPF) నిర్వహించింది. USA విదేశాంగ కార్యదర్శి, గౌరవనీయులైన శ్రీ ఆంటోనీ బ్లింకెన్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

3. ప్రధాన మంత్రి తన ప్రసంగంలో భారతదేశంలో ప్రస్తుతం జరుగుతున్న ప్రఘటన పరివర్తనను మరియు వివిధ రంగాలలో సాధించిన పురోగతిని హైలైట్ చేశారు. "ఇదే తరుణం" అని నొక్కిచెప్పిన ప్రధాన మంత్రి, భారతదేశంతో భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవాలని నిపుణులను ఆహ్వానించారు.

4. విభిన్న రంగాలకు చెందిన సుమారు 1000 ప్రముఖ వృత్తుల వారు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**వాషింగ్టన్ DC.**
**జూన్ 23, 2023**